




# వెలిగొండ ప్రాజెక్టు

**తేది : 28 జనవరి 2026**

సాక్షి


# ‘వెలిగొండ’నూ కొట్టేద్దాం!

## ప్రాజెక్టును పూర్తి చేయకపోయినా మరో క్రెడిట్ చోరీకి సిద్ధమవుతున్న చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే రికార్డు సమయంలో రెండు టన్నెల్స్ పనులన్నీ పూర్తి

కరోనా ప్రతికూల పరిస్థితుల్లోనూ రూ.1,046.46 కోట్లు వ్యయం

దశాబ్దాల కల సాకారం చేస్తూ ప్రాజెక్టు పనులను పరుగులెత్తించిన వైఎస్ జగన్



వెలిగొండ జంట సొరంగాలు

- శ్రీశైలంలో నీటిమట్టం 841 అడుగులకు చేరగానే సొరంగాల ద్వారా నీటిని తరలించడానికి లైన్ క్లియర్
- అయినా నల్లమలసాగర్‌కు నీటిని తరలించడంలో చంద్రబాబు సర్కారు ఘోర వైఫల్యం
- కృష్ణా జలాలు అందుతాయన్న ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల ప్రజల ఆశలు అడియాశలు
- కేవలం రూ.992 కోట్లతో పునరావాసం కల్పించి ఉంటే 2025 ఖరీఫ్ సీజన్‌లోనే నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ
- వైఎస్ జగన్‌కు మంచి పేరొస్తుందనే దుర్బుద్ధితో నిర్వాసితులకు పునరావాసం కల్పించని వైనం
- త్వరలో సందర్శనకు సన్నద్ధం.. జగన్ కృషినంతా తన ఖాతాలో వేసుకునే యత్నం
- ఆది నుంచి సీఎం చంద్రబాబు తీరు ఇంతే అంటున్న సాగు నీటి రంగ నిపుణులు

14లో



సాక్షి

# `వెలిగొండ’నూ కొట్టేద్దాం!

- 1996 నుంచి 2004 మధ్య ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు వెచ్చించింది కేవలం రూ.పది లక్షలే..
- కమీషన్ల కోసం ప్రయోగశాలగా మార్చుకున్న వైనం
- జలయజ్ఞంలో భాగంగా రూ.3,581.58 కోట్లు వ్యయం చేసి సింహభాగం పనులు పూర్తి చేయించిన మహానేత వైఎస్సార్



వెలిగొండ టన్నెల్స్ నుంచి నల్లమలసాగర్‌కు నీటిని తరలించే కాలువ

## ప్రాజెక్టును పూర్తి చేయకపోయినా మరో క్రెడిట్ చోరీకి సిద్ధమవుతున్న చంద్రబాబు

## వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే రికార్డు సమయంలో రెండు టన్నెల్స్ పనులన్నీ పూర్తి

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు మరో క్రెడిట్ చోరీకి సిద్ధమవుతున్నారు. విశాఖలో డేటా సెంటర్, భూముల సమగ్ర రీ సర్వే, గత ప్రభుత్వం చేపట్టిన ఇతరత్రా కార్యక్రమాలను తన ఖాతాలో వేసుకోవడానికి పాట్లు పడుతున్న ఆయన చూపు తాజాగా 'వెలిగొండ' ప్రాజెక్టుపై పడింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే రికార్డు సమయంలో రెండు టన్నెల్స్ పనులన్నీ పూర్తయినప్పటికీ, నల్లమలసాగర్‌కు నీటిని తరలించడంలో ఘోరంగా విఫలమైన చంద్రబాబు సర్కారు.. ఇప్పుడు గత ప్రభుత్వం కృషినంతటినీ తన ఘనతగా చెప్పుకునేందుకు సన్నద్ధమవుతోంది. త్వరలో సీఎం చంద్రబాబు వెలిగొండ సందర్శించి.. పూర్తయిన పనులన్నీ తన ఘనతేనని చాటుకునేందుకు సిద్ధమైపోయారు. వాస్తవానికి దశాబ్దాల స్వప్నం వెలిగొండ సాకారమైందని.. శ్రీశైలం నుంచి జంట సొరంగాల ద్వారా కృష్ణా జలాలు నల్లమలసాగర్‌కు చేరడంతో తమ కష్టాలు కడతేరుతాయనుకున్న ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల ప్రజల ఆశలను చంద్రబాబు ప్రభుత్వం అడియాశలు చేసింది. ఈ ప్రాజెక్టులో అత్యంత సంక్లిష్టమైన జంట సొరంగాలను (ఆసియాలోనే అతి పొడవైనవి) రికార్డు సమయంలో నాటి సీఎం వైఎస్ జగన్ పూర్తి చేసి.. 2024 మార్చి 6న జాతికి అంకితం చేశారు. నల్లమలసాగర్‌లో ముంపునకు గురయ్యే 11 గ్రామాల్లోని 7,321 నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి 2024 నాటికే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కాలనీలను సిద్ధం చేసింది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద నిర్వాసితులకు పరిహారం చెల్లించి, రూ.992 కోట్లు వ్యయం చేసి, పునరావాసం కల్పించి 2024 సీజన్‌లో శ్రీశైలం ప్రాజెక్టులో నీటిమట్టం 841 అడుగులకు చేరగానే సొరంగాల ద్వారా కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు తరలించి, దుర్భిక్ష ప్రాంతాలను సుభిక్షం చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసింది. కేవలం వైఎస్ జగన్‌కు మంచి పేరొస్తుందనే దుర్బుద్ధితోనే నల్లమలసాగర్ నిర్వాసిత కుటుంబాలకు 20 నెలలుగా పునరావాసం కల్పించకుండా చంద్రబాబు సర్కార్ జాప్యం చేస్తోందని సాగు నీటి రంగ నిపుణులు, రైతులు, రైతు సంఘాల నేతలు ఆక్షేపిస్తున్నారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఆది నుంచి సీఎం చంద్రబాబుకు ఉన్న కపట ప్రేమ మరోసారి నిరూపితమైందని ఎత్తిచూపుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2024–25లో 1,439 టీఎంసీలు, 2025–26లో 1,936.79 టీఎంసీల ప్రవాహం వచ్చి.. ప్రకాశం బ్యారేజీ మీదుగా సముద్రంలోకి 2024–25లో 848.96 టీఎంసీలు, 2025–26లో 1,652.12 టీఎంసీలు కలిశాయని ఎత్తి చూపుతున్నారు.

### టీడీపీ హయాంలో నాసిరకంగా పనులు

వైఎస్సార్‌సీపీ సర్కార్ తయారు చేసిన ప్రణాళిక ప్రకారం నిర్వాసితులకు పునరావాసం కల్పించి ఉంటే.. 2025 ఖరీఫ్ సీజన్‌లో కృష్ణా వరద జలాలను వెలిగొండ జంట సొరంగాల ద్వారా ఒడిసిపట్టి.. నల్లమలసాగర్‌కు తరలించి ఉంటే తమ ప్రాంతాలు సుభిక్షం అయ్యేవని రైతులు స్పష్టం చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి జంట సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌ను అనుసంధానం చేసే ఫీడర్ ఛానల్ పనులు 2004 నుంచి 2014 మధ్య చేయగా, మిగిలిన పనులను 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వం అత్యంత నాసిరకంగా చేసింది. దీంతో 2025లో కురిసిన భారీ వర్షాలకు టీడీపీ సర్కార్ పనులు చేసిన ప్రాంతాల్లో ఫీడర్ చానల్ కోతకు గురైంది. ఫలితంగా ఇప్పుడు ఫీడర్ ఛానల్ బలహీనంగా ఉన్న చోట్ల రిటైనింగ్ వాల్, మిగతా ప్రాంతాల్లో కాంక్రీట్ లైనింగ్ చేసే పనులను రూ.456 కోట్లతో చేపట్టి.. వాటిని అస్మదీయ కాంట్రాక్టర్‌కు కట్టబెట్టడం గమనార్హం.

### చంద్రబాబు సర్కార్ దోపిడీని కడిగేసిన కాగ్

ఎన్టీఆర్‌కు 1995లో వెన్నుపోటు పొడిచి అధికారాన్ని చేజిక్కించుకున్నాక.. 1996 లోక్‌సభ ఎన్నికల రూపంలో ఎదురైన తొలి గండాన్ని గట్టెక్కేందుకు ఆ ఏడాది మార్చి 5న గొట్టిపడియ వద్ద నాటి సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత 1995 నుంచి 2004 వరకు ఈ ప్రాజెక్టు కోసం వెచ్చించింది కేవలం రూ.పది లక్షలు మాత్రమే. అదీ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సభ ఏర్పాట్లు, ఖర్చుల కోసం వ్యయం చేశారు. అప్పట్లో చంద్రబాబు పనులు చేపట్టి ఉంటే.. తెలుగుగంగ ప్రాజెక్టుకు కేడబ్ల్యూడీటీ (కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్)–2 నీటిని కేటాయించినట్లే వెలిగొండ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు చేసి ఉండేదని సాగు నీటి రంగ నిపుణులు ఎత్తి చూపుతున్నారు. విభజన నేపథ్యంలో 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. ప్రజాధనాన్ని దోచుకోవడానికి వెలిగొండ ప్రాజెక్టును ప్రయోగశాలగా మార్చుకున్నారు. 2014 నుంచి 2019 వరకు రూ.1,414.51 కోట్లు ఖర్చు చేసినా, పనుల్లో ఏమాత్రం ప్రగతి కన్పించక పోవడమే చంద్రబాబు సర్కార్ చేసిన దోపిడీకి నిదర్శనం. జీవో–22 (ధరల సర్దుబాటు), జీవో 63 (పనుల పరిమాణం ఆధారంగా బిల్లుల చెల్లింపు)ను వర్తింపజేసి.. కాంట్రాక్టర్లకు ఉత్తినే రూ.630.57 కోట్లు దోచిపెట్టారు. 2017 నాటికే వెలిగొండను పూర్తి చేస్తామని ప్రకటించి.. టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్)ల మరమ్మతుల కోసం కాంట్రాక్టర్లకు రూ.66.44 కోట్లను ఇచ్చేసి, కమీషన్లు వసూలు చేసుకున్నారు. మరమ్మతు చేయకపోవడం వల్ల టీబీఎంలు ఎందుకూ పనికి రాకుండా పోవడమే అందుకు నిదర్శనం. 2017, 2018, 2019 నాటికి పూర్తి చేస్తామంటూ ఎప్పటికప్పుడు చెబుతూ వచ్చారు. వెలిగొండ ప్రాజెక్టులో చంద్రబాబు దోచేయడాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కడిగి పారేసింది.

### ఇంజినీరింగ్ అద్భుతం.. నల్లమలసాగర్

ప్రకాశం జిల్లాలో విస్తరించిన నల్లమల పర్వత శ్రేణులకు సమాంతరంగా వెలుపల ఉన్న కొండలను వెలిగొండలు అంటారు. వెలిగొండ శ్రేణుల్లో సుంకేశుల, కాకర్ల, గొట్టిపడియ వద్ద కొండల మధ్య ఖాళీ ప్రదేశాల(గ్యాప్)ను కలుపుతూ 373.5 మీటర్ల పొడవు, 63.65 మీటర్ల ఎత్తుతో సుంకేశుల డ్యామ్.. 587 మీటర్ల పొడవు, 85.9 మీటర్ల ఎత్తుతో గొట్టిపడియ డ్యామ్.. 356 మీటర్ల పొడవు, 57 మీటర్ల ఎత్తుతో కాకర్ల డ్యామ్‌లు నిర్మించడంతో నల్లమల పర్వత శ్రేణులు, వెలిగొండ కొండల మధ్య 62.40 చదరపు కిలోమీటర్ల ప్రదేశంలో 53.85 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నల్లమలసాగర్ సహజ సిద్ధంగా రూపు దిద్దుకుంది. ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని సాగు నీటి రంగ నిపుణులు ప్రశంసిస్తున్నారు. నల్లమలసాగర్ పనులను మహానేత వైఎస్ పూర్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కొల్లంవాగు ద్వారా రోజుకు 11,583 క్యూసెక్కులు తరలించేలా కొల్లం వాగు కుడి వైపున ఉన్న కొండను తొలచి, రెండు సొరంగాలు (టన్నెల్–1 ద్వారా 3001 క్యూసెక్కులు, టన్నెల్–2 ద్వారా 8,582 క్యూసెక్కులు) తవ్వి.. ఫీడర్ ఛానల్ ద్వారా నల్లమలసాగర్‌కు కృష్ణా జలాలను తరలిస్తారు. వెలిగొండ ప్రాజెక్టులో 18.8 కి.మీల పొడవున తవ్విన రెండు సొరంగాలు ఆసియా ఖండంలోనే అతి పెద్ద నీటి పారుదల సొరంగాలు కావడం గమనార్హం.

| వెలిగొండ సొరంగాల తవ్వకం పనులు ఇలా.. (కిలోమీటర్లలో) పనులు | వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో | 2014-19 (చంద్రబాబు హయాంలో) | 2019-24 (వైఎస్ జగన్ హయాంలో) | మొత్తం |
|---|---|---|---|---|
| టన్నెల్-1 | 11.586 | 4.331 | 2.883 | 18.800 |
| టన్నెల్-2 | 8.747 | 2.355 | 7.685 | 18.787 |
| మొత్తం | 20.333 | 6.686 | 10.568 | 37.587 |

## ఇచ్చిన మాట మేరకు పూర్తి చేసిన జగన్



- వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని పాదయాత్రలో వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మహమ్మారి ప్రభావం వల్ల పనులు చేయలేని పరిస్థితి. అయినా సరే.. మొదటి సొరంగం పనుల్లో మిగిలిన 2.883 కిలోమీటర్ల పనులను 2019 నవంబర్లో ప్రారంభించి.. కరోనా ప్రతికూల పరిస్థితుల్లోనూ 2021 జనవరి 13 నాటికి పూర్తి చేయించారు.
- 2014–19 మధ్య టీడీపీ సర్కార్ హయాంలో మొదటి సొరంగం రోజుకు సగటున 2.41 మీటర్ల మేర తవ్వితే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రోజుకు సగటున 4.12 మీటర్ల మేర తవ్వడం గమనార్హం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మొదటి సొరంగం ద్వారా నల్లమల సాగర్‌కు నీటిని విడుదల చేసే హెడ్ రెగ్యులేటర్ పనులను అదే ఏడాది (2021) పూర్తి చేయించారు.
- రెండో సొరంగంలో మిగిలిన పనుల అంచనా వ్యయాన్ని 2019 ఎన్నికలకు ముందు భారీగా పెంచేసిన చంద్రబాబు.. వాటిని అధిక ధరలకు కట్టబెట్టి, ప్రజాధనాన్ని దోచి పెట్టారు. వాటిని రద్దు చేసిన వైఎస్ జగన్.. రివర్స్ టెండరింగ్ నిర్వహించి, టీడీపీ సర్కార్ అప్పగించిన ధరల కంటే రూ.61.76 కోట్లు తక్కువకు పూర్తి చేసేందుకు ముందుకొచ్చిన సంస్థకు 7.698 కిలోమీటర్ల సొరంగం పనులను అప్పగించారు. తద్వారా చంద్రబాబు అక్రమాలను ప్రజల ముందు పెట్టారు.
- రెండో సొరంగంలో టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్)కు కాలం చెల్లడంతో రోజుకు ఒక మీటర్ పని జరగడం కష్టంగా మారింది. దాంతో 2022లో మనుషుల ద్వారా పనులు చేయించాలని అధికారులకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. మొదటి సొరంగం నుంచి రెండో సొరంగంలోకి 17.8 కి.మీ, 16.555 కి.మీ, 14.5 కి.మీ, 13.5 కి.మీ, 12.5 కి.మీ వద్ద సొరంగాలను తవ్వి.. అక్కడ మనుషులతో సొరంగాన్ని తవ్వించేలా పనులు చేపట్టారు. తద్వారా రికార్డు సమయంలో 7.685 కి.మీల పొడవున సొరంగం తవ్వకం పనులను 2024 జనవరి 21 నాటికి పూర్తి చేయించారు. హెడ్‌రెగ్యులేటర్ పనులు కూడా పూర్తి చేశారు. శ్రీశైలానికి వరద వచ్చేలోగా రెండో సొరంగం నుంచి టీబీఎంను బయటకు తీయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. 2014–19 మధ్య చంద్రబాబు సర్కార్ హయాంలో రెండో సొరంగం రోజుకు సగటున 1.31 మీటర్ల మేర తవ్వితే.. జగన్ ప్రభుత్వ హయాంలో రోజుకు 7.25 మీటర్లు (టీబీఎం ద్వారా 1.45, మనుషుల ద్వారా 6.80 మీటర్లు) తవ్వడం గమనార్హం.
- 2014–19లో టీడీపీ సర్కార్ చేపట్టకుండా నిర్లక్ష్యం చేసిన తీగలేరు కాలువను నల్లమల సాగర్‌కు అనుసంధానం చేసేలా సొరంగం, హెడ్ రెగ్యులేటర్, తూర్పు ప్రధాన కాలువను నల్లమలసాగర్‌కు అనుసంధానం చేసేలా సొరంగం తవ్వకం పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించింది. శ్రీశైలంలోకి కృష్ణా వరద జలాలు వచ్చిన వెంటనే.. సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు తరలించి.. ఆయకట్టుకు నీళ్లందించడానికి లైన్ క్లియర్ చేశారు.
- 2019–24 మధ్య కరోనా ప్రతికూల పరిస్థితుల్లోనూ.. ఆర్థిక ఇబ్బందుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టుకు రూ.1,046.46 కోట్లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రాజెక్టు పనులకు పెట్టిన ప్రతి పైసా సద్వినియోగమయ్యేలా జాగ్రత్తలు తీసుకుని శరవేగంగా పూర్తి చేయించింది.
- వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల్లోని 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరాకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఆ మూడు జిల్లాల్లోని 30 మండలాల్లో 15.25 లక్షల మంది తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపింది.
- వెనుకబడిన ఉమ్మడి ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి వైఎస్ జగన్ రూపొందించిన ప్రణాళికలో భాగంగా దొనకొండలో ఏర్పాటు చేసే మెగా ఇండస్ట్రియల్ హబ్ 2.58 టీఎంసీలు, పామూరు నిమ్జ్ (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్)కు 1.27 టీఎంసీల సరఫరాకు లైన్ క్లియర్ చేశారు. దొనకొండ, పామూరు ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి ఊతం ఇవ్వడం ద్వారా భారీ ఎత్తున ఉపాధి అవకాశాలను యువతకు కల్పించడానికి ప్రణాళిక రూపొందించారు.


## మహానేత వైఎస్ ముందు చూపునకు తార్కాణం

- శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వచ్చే 45 రోజుల్లో రోజుకు 85 క్యూమెక్కులు (3,001 క్యూసెక్కులు) చొప్పున తరలించే సామర్థ్యంతో 7 మీటర్ల వ్యాసం, 18.80 కి.మీల పొడవుతో సొరంగం తవ్వి.. వెలిగొండ కొండల్లో నిర్మించే నల్లమల సాగర్‌కు తరలించి.. ప్రకాశం జిల్లాలో దుర్భిక్ష ప్రాంతాలకు సాగు, తాగునీళ్లు అందించాలని 1993–94లో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక) రూపొందించారు. కానీ.. 2004 వరకు ఈ ప్రాజెక్టు పనులను ఎవరూ చేపట్టలేదు.
- మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించాక నదీ జలాలను మళ్లించి తెలుగు నేలను సుభిక్షం చేయడానికి జలయజ్ఞం చేపట్టారు. ఈ క్రమంలో వెలిగొండ ప్రాజెక్టు డీపీఆర్‌ను సమూలంగా మార్చేశారు. కృష్ణా నదికి వరద రోజులు క్రమేణ తగ్గుతున్న నేపథ్యంలో.. శ్రీశైలానికి వరద వచ్చే 45 రోజుల్లోనే రోజుకు 11,584 క్యూసెక్కులు చొప్పున 43.50 టీఎంసీలను తరలించేలా జంట సొరంగాలు (మొదటిది 85 క్యూసెక్కుల సామర్థ్యం, రెండోది 243 క్యూసెక్కుల సామర్థ్యం) తవ్వి.. కొత్తగా 53.85 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే నల్లమలసాగర్‌లో నిల్వ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. తద్వారా ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో వర్షాభావ ప్రాంతాల్లో 4,47,300 (తీగలేరు కెనాల్ ద్వారా 62 వేలు, తూర్పు ప్రధాన కాలువ ద్వారా 3,70,800, గొట్టిపడియ కాలువ ద్వారా 9,500 ఎకరాలు) ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించడంతోపాటు.. ఆ మూడు జిల్లాల్లో 30 మండలాల్లోని 15.25 లక్షల మంది దాహార్తిని శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో వైఎస్ రాజశేఖరరెడ్డి 2004 అక్టోబర్ 27న పనులకు శ్రీకారం చుట్టారు.
- జలయజ్ఞంలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టుకు రూ.3,581.58 కోట్లు ఖర్చు చేసి.. నల్లమలసాగర్‌తోపాటు సొరంగాల్లో చాలా వరకు పనులు పూర్తి చేయించారు. సొరంగాలను నల్లమలసాగర్‌కు అనుసంధానం చేసేలా 21.8 కి.మీల పొడవున 11,585 క్యూసెక్కులను తరలించేలా ఫీడర్ ఛానల్ పనులను చేపట్టారు. తీగలేరు కెనాల్, తూర్పు, పశ్చిమ ప్రధాన కాలువ, గొట్టిపడియ కెనాల్ పనులను చేపట్టారు.

# వెలిగొండ ప్రాజెక్టు – జాతికి అంకితం – నిజాలు

- వెలిగొండ ద్వారా 43.58 టీఎంసీల కృష్ణా జలాలను ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు తరలించడం.
- 30 మండలాలలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు 15.25 లక్షల జనాభా కు తాగునీరు.
- 1996లో చంద్రబాబు నాయుడు గారు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు.
- 06.03.2024న అసంపూర్తి పనులతో పోలీస్ పహారా మధ్య జగన్ జాతికి అంకితం చేశారు .
- ఇది ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలను నిలువునా మోసం చేయడం.
- అసలు నిజాలు తెలుస్తాయనే ఉద్దేశంతో నిర్వాసితులను, రైతులను 144, 151 వంటి పోలీసు సెక్షన్లతో ఇంటికే పరిమితం చేసి జాతికి అంకితం అనే డ్రామా చేశారు.

# వెలిగొండ ప్రాజెక్టు – రేఖా చిత్రం




| District | ID Ayacut (Acres) | Stabilized Ayacut (Acres) | Total (Acres) |
|---|---|---|---|
| Prakasam | 329600 | 6500 | 336100 |
| Nellore | 77500 | 6500 | 84000 |
| Kadapa | 25400 | 1800 | 27200 |
| Total | 432500 | 14800 | 447300 |

# పూర్తి కాని టన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు




- తేదీ 06.03.2024 నాటికి హెడ్ రెగ్యులేటర్ లో 4300 క్యూ.మీ పని మిగిలి ఉంది .
- అత్యవసరమైన హాయిస్ట్ పనులు మొదలు పెట్టలేదు.
- అసంపూర్తి పనుల వలన నీరు వదిలితే కూలిపోయే పరిస్థితి.

- కూటమి ప్రభుత్వం 2200 క్యూ.మీ వింగ్స్ , రిటర్న్లు పనిచేశారు.
- మిగిలిన 2100 క్యూ.మీ పనులు శ్రీశైలం నీటిమట్టం తగ్గగానే జూన్ లోపల పూర్తి చేస్తాం . నీటిని నల్లమల్లసాగర్ కు చేరుస్తాము.



# పూర్తి కాని టన్నెల్ - 1 పనులు

- టన్నెల్ -1 లో ఇంకా 1,20,000 క్యూ.మీ మట్టి తీయాలి.
- ఈ మట్టి వలన 3,000 క్యూసెక్కుల టన్నెల్ పూర్తి సామర్థ్యం మేరకు నీటిని తీసుకోలేము.
- టన్నెల్ -2 పనులను చేయడానికి అనుగుణంగా టన్నెల్ -1 లో చేసిన 5 మార్గాలను తప్పనిసరిగా పూడ్చి వేయాలి.



# పూర్తి కాని టన్నెల్ - 2 బెంచింగ్ పనులు




- తేదీ 06.03.2024 నాటికి 4,924 మీటర్ల బెంచింగ్ పనులు పూర్తి చేయలేదు.
- బెంచింగ్ పనులు పూర్తి కాకుండా టన్నెల్ ద్వారా నీటిని విడుదల చేయలేము.




- 2024 నుండి 18 నెలల కాలంలో 4,563 మీటర్ల మేర బెంచింగ్ పనులు పూర్తి చేయడం జరిగింది.
- ఈ పురోగతి కూటమి ప్రభుత్వం నిబద్ధతకు తార్కాణం.
- నేడు కొనసాగుతున్న బెంచింగ్ పనుల వేగం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం, జగన్ పాలనలో బెంచింగ్ పనుల మందగతి వారి ప్రభుత్వ నిర్వాకానికి ఉదాహరణ.

# పూర్తి కాని టన్నెల్ - 2 లైనింగ్ పనులు




- తేదీ 06.03.2024 నాటికి టన్నెల్ -2 లో 6,940 మీటర్ల మేర ఉన్న లైనింగ్ పనులు పూర్తి చేయలేదు.
- ఈ లైనింగ్ పూర్తి కాకపోతే సొరంగ మార్గం కుప్పకూలే అవకాశం ఉన్నది.
- SLBC కి సంబంధించి గత సంవత్సరం నందు సొరంగ మార్గం కొంత భాగం కుప్ప కూలి 8 మంది చనిపోయిన ప్రమాదం దీనికి ఉదాహరణ.




- 2024 నుంచి నేటి వరకు 3708 మీటర్లు (18 నెలలలో)
- 6940 మీ లైనింగ్ పనులు పూర్తికాకుండానే ప్రాజెక్టు పూర్తైనట్లు జగన్ ప్రచారం మరో విడ్డూరం.

ఫీడర్ కెనాల్ స్థితి



ఫీడర్ కెనాల్ నేటి స్థితి




లైనింగ్ పనుల పురోగతి




# టన్నెల్ - 2 బెంచింగ్ మరియు లైనింగ్ పనులు

## బెంచింగ్




## లైనింగ్



# పూర్తి కాని TBM తొలగింపు పనులు



- టీబీఎం టన్నెల్-2 లో 11.847 కి.మీ వద్ద 10 మీ ల వ్యాసం తో పూర్తి సొరంగాన్ని మూసివేస్తూ అడ్డంగా ఉంది.
- ఇది 175 మీటర్ల పొడవు ఉంటుంది.
- ఇది అడ్డంగా ఉండటం వలన 8,500 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న టన్నెల్ నుండి ఒక చుక్క నీరు కూడా ముందుకు పోయే అవకాశం లేదు.
- గత ప్రభుత్వ నిర్వాకం వలన 30.12.2023 న గుత్తేదారులు రిట్ పిటిషన్ ద్వారా గౌరవ హైకోర్టు నుండి స్టే పొందారు.
- సమస్యను పరిష్కరించడానికి ఏ విధమైన ప్రయత్నం చేయకుండా, జాతికి అంకితం చేశారు.
- ఈ సమస్య పరిష్కారం కాకుండా నీరు తీసుకోలేము.



# పూర్తి కాని ఫీడర్ కాలువ పనులు

- టన్నెల్ నుంచి వచ్చిన నీరు రిజర్వాయర్లో చేరచేడానికి అత్యవసరమైనది ఫీడర్ కెనాల్.
- ఈ ఫీడర్ కెనాల్ పరిస్థితి ఎలా ఉందంటే 100 క్యూసెక్కుల వర్షం నీటికే గండ్లు పడ్డాయి .
- భౌగోళిక పరిస్థితి మరియు నేల స్వభావాన్ని బట్టి లైనింగ్ , C.C వాల్స్ లేకుండా నీరు ముందుకి పోయే అవకాశం లేదు.







- 11,500 క్యూసెక్కుల నీటిని ఫీడర్ కెనాల్ ద్వారా రిజర్వాయర్లోకి మళ్లించుటకై కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో లైనింగ్ & CC వాల్స్ కొరకు పరిపాలన అనుమతి ఇచ్చారు.
- ఈ పనులు ఈ నెలలోనే ప్రారంభమవుతున్నాయి .
- వెలిగొండ నందు ఒక పక్క శంకుస్థాపన , భూమి పూజ జరుగుతుంటే ఈ పనులు మొదలే పెట్టకుండా జాతికి అంకితం చేయడం అనేది ప్రజలను ఎంతగా మభ్యపెట్టడమో ఆలోచించండి.

# పూర్తి కాని  కాలువ హెడ్ రెగ్యులేటర్ పనులు




- తీగలేరు, తూర్పు ప్రధాన కాలవ రెగ్యులేటర్ల పనులు పూర్తి కాలేదు.
- నల్లమల సాగర్ లో నీరు నిల్వ చేయడానికైనా, విడుదల చేయడానికైనా, హెడ్ రెగ్యులేటర్లు అత్యవసరం.




**కూటమి ప్రభుత్వం:**

- తీగలేరు సివిల్ పనులు పూర్తయ్యాయి.
- గేట్లు తయారీ జరుగుతుంది.
- తూర్పు ప్రధాన రెగ్యులేటర్ పనులు జరుగుతున్నాయి.
- ఈ పనులన్నీ జూన్ 2026 కు పూర్తి అవుతాయి.

# పూర్తి కాని 9.60 కి. మీ డైవర్షన్ రోడ్డు పనులు

- తేదీ 06.03.2024 నాటికి అత్యవసరమైన డైవర్షన్ రోడ్డు పనులు 85 శాతం మిగిలి ఉన్నాయి.
- రిజర్వాయర్ లో నీటిని నింపినప్పుడు ఈ రోడ్డు 13 గ్రామాలకు రహదారిగా ఉంటుంది.
- ఇది పూర్తి కాకుండా నీరు నింపలేము.







**కూటమి ప్రభుత్వం:**

పనులు తిరిగి మొదలుపెట్టి మట్టి రోడ్డు పూర్తి చేయడమైనది.

- WBM పనులు మొదలైనాయి.
- కల్వర్టు పనులు పురోగతిలో ఉన్నాయి.


# నిర్వాసితులకు  నష్టపరిహారం చెల్లించకుండా దగా

- 11 ముంపు గ్రామాల్లోని మిగిలిన 7,225 నిర్వాసిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించకుండా, జాతికి అంకితం చేయడం చూస్తే, ముంపు బాధితులను జగన్ ప్రభుత్వం ఎంత ఘోరంగా నిర్లక్ష్యం చేసిందో స్పష్టంగా అర్థమవుతోంది.
- ఈ నిర్వాసితుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించటానికి గాను దాదాపు రూ. 886 కోట్లు అవసరం.
- 5 సం!!ల జగన్ పాలనలో ఒక్క రూ!! కూడా నిర్వాసితులకు చెల్లించలేదు.

# పూర్తి కాని R & R పనులు

- వేములకోట మరియు దేవరాజుగట్టు పునరావాస కేంద్రములు




**2014-19 లో చేసిన పనులు తప్ప, 2019-24 మధ్య పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు పురోగతిలో వున్నాయి.**

ETV
ఆంధ్ర ప్రదేశ్

# వెలిగొండ ప్రాజెక్టుపై హామీ










etvandhrapradesh
etvandhraprades
ap.etv.co.in

# గత ప్రభుత్వం పలుమార్లు ప్రకటించిన తేదీకి పూర్తి కాని ప్రాజెక్ట్

- తేదీ 20.02.2020 న ప్రాజెక్టును సందర్శించినప్పుడు , ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 31.08.2020.
- తేదీ 07.10.2021 న ఒంగోలు బహిరంగ సభలో, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 31.08.2022.
- తేదీ 24.08.2022 న చీమకుర్తి బహిరంగ సభలో, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 30.09.2023.
- తేదీ 12.04.2023 న మార్కాపురం బహిరంగ సభలో, ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రకటించిన తేదీ 31.10.2023.
- 06.03.2024 న జాతికి అంకితం.
- అసంపూర్తిగా ఉన్న పనులతో మభ్యపెట్టి జాతికి అంకితం అంటే ప్రకాశం ,నెల్లూరు ,కడప జిల్లాలకు ద్రోహమే.

# జాతికి అంకితం – బడ్జెట్ పై వై కా పా నాయకుల ద్వంద వైఖరి

- నాడు వెలిగొండ పూర్తయినట్లుగా తేదీ 06.03.2024 న జగన్ జాతికి అంకితం చేశారు.
- నేడు వై కా పా MLA లు వెలిగొండ కు బడ్జెట్ కేటాయింపులు సరిపోవు, ఇంకా ఎక్కువ కేటాయించాలని అంటున్నారు.
- బడ్జెట్ కేటాయింపులు కోరడం ద్వారా పూర్తవ్వని ప్రాజెక్టును పూర్తయినట్లుగా జగన్ చెప్పి ప్రకాశం జిల్లా రైతులను, ప్రజలను మోసం, దగా చేశారని స్వయంగా వై కా పా MLA లు అంగీకరిస్తునారు.
- 2024 - 25 మరియు 2025 - 26 లో రూ . 393.49 కోట్లు మరియు రూ . 309.13 కోట్లు కేటాయించటం జరిగింది.
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ 570.85 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. 2024-25 లో రూ 366.41 కోట్లు మరియు 2025-26 లో డిసెంబర్ వరకు రూ 204.44 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. ఫీడర్ కెనాల్ లైనింగ్ & వాల్స్ కు రూ. 456 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది.